# సూక్ష్మ చిన్నతరహా సంస్థల పట్ల
# బ్యాంకు నిబద్ధ నియమావళి

**ఆగస్టు 2015**

బ్యాంకింగ్ నియమావళుల మరియు ప్రమాణాల

భారతీయ మండలి

వెబ్‌సైట్ : www.bcsbi.org.in

ఇది, సూక్ష్మ, చిన్నతరహా సంస్థ ( ఎమ్ఎస్ఇ ) ఖాతాదారులకు వారి దైనందిన బ్యాంకింగ్ కార్యకలాపాల నిర్వహణకు మరియు ఆర్థికపరమైన ఇబ్బందులన్న సమయాలలో సహాయకారిగా ఉండుటకు, అనుకూలమైన నిబద్ధత కలిగిన పారదర్శకమైన మరియు వేగవంతమైన సేవలను ప్రతిబింబించు నియమావళి. ఈ నియమావళి ఎమ్ఎస్ ఇ ల హక్కుల సూచనా పత్రంగానే కాకుండా బ్యాంకుల పట్ల వారి బాధ్యతలను కూడా స్పష్టపరుస్తోంది. ఈ నియమావళిసందు ఖాతాదారుల కొరకు పొందుపర్చిన నియమములు అవసరమైనచోట సూక్ష్మ, చిన్నతరహా సంస్థ (ఎమ్ఎస్ఇ) ఖాతాదారులకు కూడా వర్తిస్తుంది.

సూచిక


| | | |
|---|---|---|
| **1.** | పరిచయము | **05** |
| **1.1.** | నియమావళి లక్ష్యాలు | **06** |
| **1.2.** | నియమావళి అనువర్తన | **07** |
| **2.** | కీలక నిబద్ధతలు | **09** |
| **2.1** | మీ పట్ల మా కీలక నిబద్దతలు | **09** |
| **2.1.1** | తగిన రీతిలో మీతో మేము ఈ క్రింది విధంగా అన్ని విషయాల్లో వ్యవహరిస్తాము | **09** |
| **2.1.2** | మా ఆర్థిక ఉత్పత్తులు మరియు సేవలను మీరు అవగాహన చేసుకొనుట | **10** |
| **2.1.3** | మీకు మీ ఖాతా లేదా సేవలను ఉపయోగించుకోవడానికి సహాయం | **11** |
| **2.1.4** | ఏవేని తప్పులు జరిగినపుడు, సత్వరమే సానుభూతితో వ్యవహరించుటకు | **12** |
| **2.1.5** | మీ వ్యక్తిగత మరియు వ్యాపార లావాదేవీ సమాచారమును అంతరంగికమైనదిగాను, గోప్యముగా ఉంచడం | **13** |
| **2.1.6** | నియమావళి ప్రచారము | **13** |
| **2.1.7** | నిష్పక్షపాత విధానం ఆచరణ, అమలు | **14** |
| **3** | సమాచారము – పారదర్శకత | **15** |
| **3.1** | సాధారణ విషయాలు | **15** |
| **3.2** | వడ్డీరేట్లు | **16** |
| **3.3** | టారిఫ్ షెడ్యూలు | **18** |
| **3.4** | నియమ నిబంధనలు | **19** |

| | | |
|---|---|---|
| **4.** | గోప్యత మరియు గోపనీయత | **20** |
| **4.1** | పరపతి సమాచార సంస్థలు ( క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు) | **21** |
| **5** | ఋణముల మంజూరు | **23** |
| **5.1** | దరఖాస్తు | **25** |
| **5.2** | పరపతి అంచనా | **27** |
| **5.3** | మంజూరు / తిరస్కరణ | **30** |
| **5.4** | సెంట్రల్ రిజిస్ట్రీ | **32** |
| **5.5** | పంపిణీ అనంతరం | **32** |
| **5.6** | నిధేతర వసతులు | **35** |
| **5.7** | భీమా | **35** |
| **5.8** | ఆర్థిక సమస్యలు / ఇబ్బందులు | **35** |
| **5.9** | ఖాయిలాపడిన ఎమ్‌యస్ఇ ల పోషణ మరియు ఋణ పునః ర్నిర్మాణము | **38** |
| **5.10** | ఏకకాల పరిష్కారములు | **40** |
| **5.11** | ఋణములు / ఋణ బాకీల విక్రయము | **40** |
| **6** | బకాయిల వసూలు మరియు సెక్యూరిటీ తిరిగి స్వాధీనం చేసుకొను విధానం | **41** |
| **6.1** | బకాయిల సేకరణ | **41** |
| **6.2** | బకాయిల వసూలు మరియు సెక్యూరిటీ తిరిగి స్వాధీనం చేసుకొను విధానం | **42** |
| | అనుబంధము – పదకోశము | **46** |

## పరిచయము

ఈ నియమావళి సూక్ష్మ , చిన్న మరియు మధ్య తరహా వ్యాపార అభివృద్ధి (ఎమ్ యస్ ఎమ్ ఇ డి) చట్టము, 2006 నిర్వచించిన ప్రకారము, సూక్ష్మ మరియు చిన్న తరహా సంస్థలతో బ్యాంకులు బ్యాంకింగ్ కార్యాచరణలు నిర్వహిస్తున్నపుడు పాటించాల్సిన కనీస ప్రమాణాలను ఏర్పరుస్తోంది. మీకు రక్షణ కల్పిస్తుంది. మీతో బ్యాంకులు దైనందిన కార్యకలాపాల్లో, ఆర్థికపరమైన ఇబ్బందులున్న సమయాల్లో ఎలా వ్యవహరించాలో తెలియచేస్తుంది.

భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్ బి ఐ) జారీ చేసిన పర్యవేక్షక సూచనలకు, ఇట్టి నియమావళి ప్రత్యామ్నాయము కాదు లేదా వీటిని అధిగమించదు మరియు కాలానుగుణంగా భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్ బి ఐ ) జారీచేసిన సూచనలను / నిర్ధేశాలను అమలుపరుస్తూనే ఉంటాము. క్రమబద్దీకరణ లేదా పర్యవేక్షక ఉత్తర్వులలో సూచించిన వాటి కన్నా ఉన్నత ప్రమాణాలు ఈ నియమావళి కల్పిస్తుంది.

ఈ నియమావళిలో అత్యుత్తమ ఆచరణకు మా అంగీకారాన్ని తెలుపుతూ మీ పట్ల నిబద్దులమై ఉన్నాం కాబట్టి ఉన్నత ప్రమాణాలు ఏర్పడతాయని భావిస్తున్నాం.

ఇట్టి నియమావళి ప్రకారం "మీరు" అంటే భారతదేశంలో సూక్ష్మ మరియు చిన్నతరహా సంస్థ వినియోగదారు మరియు "మేము" అంటే మీరు లావాదేవీలు నిర్వహించే బ్యాంకు అని అర్థము.

### 1.1 నియమావళి లక్ష్యాలు

**ఈ క్రింద సూచించినవి నియమావళి లక్ష్యాలు**

ఎ. తగిన విధముగా సమర్థవంతమైన బ్యాంకింగ్ సేవలను సులభముగా మరియు తేలికగా అందుబాటులోకి తెచ్చి సూక్ష్మ మరియు చిన్నతరహా సంస్థల రంగానికి అనుకూలమైన ప్రోద్బలమును కల్పించడం.

బి. మీతో కార్యకలాపాలు నిర్వహించడానికి సరయిన బ్యాంకింగ్ కార్యాచరణల కొరకు కనీస ప్రమాణాలను ఏర్పరచడం.

సి. సేవల గురించి మెరుగైన అవగాహన ఏర్పరిచేందుకు పారదర్శకతను పెంపొందిచడం.

డి. సమర్ధవంతమైన సమాచారం ఇవ్వడం ద్వారా మీ కార్యకలాపాలను మేము అవగాహన చేసుకోవడం.

ఇ. ఉన్నత కార్యకలాప ప్రమాణాల సాధనకు, ఆరోగ్యకరమైన పోటీ విధానాల ద్వారా మార్కెట్ శక్తులను ప్రోత్సహించుట

ఎఫ్. మీకు మాకు మధ్య సుహృద్భావ సంబంధాలను ప్రోత్సహించడం.

జి. మీ బ్యాంకింగ్ అవసరాలకు వేగముగా మరియు సకాలములో స్పందించడం.

హెచ్. బ్యాంకింగ్ వ్యవస్థ పట్ల విశ్వాసము పెంపొందిచడం.

ఈ నియమావళి ప్రమాణాలకు సంబంధించిన కీలక నిబద్ధతలను విభాగము.2 నందు వివరించబడినవి.

**1.2.** నియమావళి యొక్క అనువర్తన

ఎమ్ యస్ ఎమ్ ఇ డి చట్టము, **2006** నిర్వచించిన ప్రకారము, సూక్ష్మ, చిన్నతరహా సంస్థలు, వస్తువుల తయారీ లేదా ఉత్పత్తి లేదా సంరక్షణ మరియు సేవలను అందించే లేదా ఏర్పాటు చేసే కార్యకలాపాలలో నిమగ్నమై ఉంటాయి.

స్పష్టంగా వేరుగా వివరిస్తే తప్ప ఈ నియమావళి కింద వివరించిన ఉత్పత్తులకు, సేవలకు మాత్రమే వర్తిస్తుంది. ప్రస్తుతం అమలులో ఉన్న నియమావళి సూచనల మేరకు, ఈ సేవలను, ఉత్పత్తులను బ్యాంకులు, తమ శాఖలు, సహాయక శాఖలు, సంయుక్త సంస్థలు, ఏజంట్లు, కౌంటర్ల ద్వారా విడిగా కానీ, ఫోన్ ద్వారా, తపాలా ద్వారా, పరస్పర ఎలక్ట్రానిక్ పరికరాల అంతశ్చర్యల ద్వారా, అంతర్జాలము( ఇంటర్ నెట్) ద్వారా లేదా ఇతర ఏదేని సమాచార విధానము ద్వారా అందించినను ఈ నియమావళి వర్తిస్తుంది. కాని, బ్యాంకులు ఈ దిగువ చర్చించిన ఉత్పత్తులన్నింటిని గానీ లేదా కొన్నింటిని మాత్రమే అందించవచ్చు.

ఎ. ఋణములు మరియు ఇతర పరపతి సౌకర్యాలు అనగా క్యాష్ క్రెడిట్, ఓవర్ డ్రాఫ్ట్, చెక్కు మరియు బిల్లు కొనుగోలు / తగ్గింపు చేయుట (డిస్కౌంట్) (స్వదేశీ మరియు విదేశీ లెటర్ ఆఫ్ క్రెడిట్ ) క్రింద సమర్పించిన రిజర్వ్ దస్తావేజుల అన్యాక్రాంత యోగ్యపత్రాలు ( స్వదేశీ మరియు విదేశీ రెండు) మరియు నిధుల ఆధారితముకాని అనగా లెటర్ ఆఫ్ క్రెడిట్ స్వదేశీ మరియు లేదా విదేశీ ( డి / పి లేదా డి / ఏ) గ్యారంటీలు జారీచేయుట ( స్వదేశీ మరియు విదేశీ రెండును), స్వదేశీ లేదా విదేశీ బిల్లు లేదా చెక్కు సేకరణ

కొరకు,చెల్లింపు హామీని ఇచ్చుచు మారకము బిల్లు లేదా డ్రాఫ్టు పైన అదనముగా నిర్దేశిత పిటీలేఖనము చేయుట, కొనుగోలుదారుల యొక్క క్రెడిట్ మొదలగుని.

బి. భారతీయ రిజర్వు బ్యాంకు / FEMA చట్టం క్రింద అనుమతించబడిన విదేశి మారక సేవలు

సి. మా శాఖలు ద్వారా / మాచే అధికారము ఇవ్వబడిన ఏజంట్ల ద్వార విక్రయించబడే మూడో కక్షిదారు భీమా మరియు పెట్టుబడి సంబంధ ఉత్పత్తులు

**డి. ఫ్యాక్టరింగ్ సేవలు**

**ఇ. వ్యాపార సేవలు**

(ఇక్కడ పెద్దక్షరాలతో ఉండే పదాలకు పదకోశములో వివరణ ఇవ్వబడినవి.)

## 2. కీలక నిబద్ధతలు

### 2.1 మీ పట్ల మా కీలక నిబద్దతలు

#### 2.1.1 తగిన రీతిలో మీతో మేము ఈ క్రింది విధంగా అన్ని విషయాల్లో వ్యవహరిస్తాము.

ఎ. బ్యాంకు కౌంటర్‌లో నగదు / చెక్కు చెల్లింపులు, సేకరణ మొదలగు బ్యాంకింగ్ సౌకర్యాలు కల్పిస్తాము.

బి. పరపతి, సేవల బట్వాడాను సమర్థవంతంగా, వేగంగా ఏర్పాటు చేస్తాము

సి. మేము అందచేసే ఉత్పత్తులు, సేవలకు సంబంధించిన విధానాల ఆచరణలో మేము ఈ నియమావళిలోని ప్రమాణాలు మరియు నిబద్ధతలను పాటిస్తాము.

డి. మా ఉత్పత్తులు మరియు సేవలు, అందించడంలో సముచిత చట్టాల నియమావళి స్ఫూర్తిని పాటిస్తాం

ఇ. మా వ్యవహారములు పారదర్శకత, సమగ్రత మరియు నైతిక సూత్రాల మీదే ఆధారపడి ఉంటాయని భరోసా కల్పిస్తుంది.

ఎఫ్. విశ్వసనీయమైన మరియు సురక్షితమైన బ్యాంకింగ్ మరియు **చెల్లింపులు పరిష్కార విధానాలను** కల్పిస్తుంది.

జి. ఆర్థిక ఇబ్బందులుండే సందర్భాలను సానుభూతితో పరిశీలిస్తుంది. (క్రింద పేరా 5.8 చూడగలరు)

### 2.1.2 మా ఆర్థిక ఉత్పత్తులు మరియు సేవలను మీరు అవగాహన చేసుకొవాలనే ఉద్దేశముతో

ఎ. హిందీ, ఆంగ్లము మరియు స్థానిక భాషలందు మీకు సమాచారము అందిస్తుంది.

బి. మాచేత ఇవ్వబడుచున్న ప్రచారము మరియు ఉన్నత పరుచుటకు ఇవ్వబడు ఇతర సాహిత్యము స్పష్టముగా ఉన్నవని మరియు తప్పుదారి పట్టించుట లేదని నిశ్చయపరుచుచున్నాము.

సి. మా ఉత్పత్తుల మరియు సేవల గురించి స్పష్టమైన సంపూర్ణ సమాచారం అందేలా చూస్తుంది. మీకు వర్తించే షరతులు, నియమాలు, వడ్డీ రేట్లు / సేవా ఖర్చుల గురించి స్పష్టమైన సమాచారం అందిస్తుంది.

డి. మా మూడో కక్షిదారు ఉత్పత్తులు తప్పుగా అమ్మకుండా జాగ్రత్త వహిస్తుంది.

ఇ. మీకు అందచేయబడు వసతులు, అవి ఏలా పొందాలి, వాటికి సంబంధించిన ప్రశ్నలు ఎవరిని మరియు ఎలా అడిగి తెలుసుకొవాలి మొదలగు వాటి గురించి సమాచారము అందచేస్తుంది.

### 2.1.3 మీకు మీ ఖాతా లేదా సేవలను ఉపయోగించుకోవడానికి ఈ విధంగా సహాయం అందిస్తుంది.

ఎ. ఎప్పటి కప్పుడు నవీకరించబడిన సముచిత సమాచారమును మీకు అందచేస్తుంది.

బి. వడ్డీ రేట్లు, చార్జీలు లేదా నియమ నిబంధనలనందు మార్పులు చేర్పులు మీకు ఎప్పటి కప్పుడు తెలియచేస్తుంది

సి. మీ సమాచారము కొరకు మా బ్రాంచీలలో ఈ క్రింది అంశాలను ప్రదర్శిస్తాము

1. మేము ఇచ్చే సేవలు
2. ఆవర్తన ఖతాలో ఉంచవలసిన కనీస బ్యాలన్స్ మరియు లేనిచో విధింపబడు చార్జీలు
3. మీకు సమస్య ఉంటే శాఖలో సంప్రదించవలసిన అధికారి పేరు
4. శాఖ నందు మీ సమస్య పరిష్కారము కానియెడల మీరు సంప్రదించవలసిన రీజనల్ / జోనల్ మేనేజరు / ప్రిన్సిపల్ నోడల్ అధికారి ( పి ఎన్ ఓ)
5. మా బ్యాంకు చీఫ్ విజిలెన్స్ అధికారి యొక్క పేరు, చిరునామా మరియు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
6. సంబంధించిన బ్యాంకు శాఖ పరిధిని కలిగివున్న **బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్** పేరు మరియు చిరునామా
7. పుస్తక రూపములో సమాచారము లభ్యతలో ఉంచడం

**డి. మా వెబ్ సైట్‌లో చూపించబడిన మా విధానాలు**

1. డిపాజిట్లు

2. చెక్కుల వసూలు, సేకరణ

3. సమస్యల పరిష్కారము

4. నష్ట పరిహారము

5. బకాయిల వసూలు, సెక్యూరిటీ స్వాధీనం

**2.1.4 ఏవేని తప్పులు జరిగినపుడు, సత్వరమే సానుభూతితో వ్యవహరించుటకు**

ఎ. తప్పులు సత్వరమే సరిచేస్తాం. మా తప్పుగా వర్తింప చేసే చార్జీలు రద్దుచేస్తాం. దీని వలన మీరు పొందిన ఏవేని ఆర్థిక నష్టములకు మా యొక్క పరిహార చెల్లింపు విధానము ప్రకారము చెల్లింపు చేస్తాం.

బి. మీరు సమర్పించు ఫిర్యాదులకు రసీదులు ఇస్తాం మరియు సకాలంలో స్పందిస్తాం.

సి. మీరు కోరిన యెడల, మీ ఫిర్యాదును పంపుటకు తగు సూచనలు ఇస్తాం.

డి. బ్యాంకు నిర్వహణ నందు సంభవించు సాంకేతికత వైఫల్యముల వలన ఏర్పడిన సమస్యల నివారణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం.

**2.1.5 మీ వ్యక్తిగత మరియు వ్యాపార లావాదేవీ సమాచారమును అంతరంగికమైనదిగాను, గోప్యముగా ఉంచడం**

క్రింద పేరా 4 నందు పేర్కోన్న విషయములకు లోబడి, మీ వ్యక్తిగత మరియు వ్యాపార లావాదేవీ సమాచారాన్ని గుప్తంగా, గోపనీయంగా ఉంచుతాం.

**2.1.6 నియమావళిని ప్రచారము చేయుటకు**

మేము:

ఎ. మీకు (వినియోగదార్లకు) నియమావళి ప్రతిని అభ్యర్థిస్తే ఉచితంగా కౌంటర్ ద్వారా గాని, ఇ-మెయిల్ ద్వారా గాని అందచేస్తాం.

బి. మీకు (నూతన వినియోగదారులకు) క్రెడిట్ సౌకర్యం మంజూరు చేసేటప్పుడు నియమావళి ప్రతిని అందచేస్తాం

సి. ప్రతి శాఖలోనూ మరియు మా వెబ్–సైట్‌లోనూ ఈ నియమావళి అందుబాటులో ఉంచుతాము.

డి. మా యొక్క సిబ్బంది నియమావళికి సంబందించిన సమాచారం అందించేందకు, ఆచరణలో పెట్టేందుకు మా ఉద్యోగులకు శిక్షణ ఇస్తాం.

ఇ. నియమావళి మరియు దాని యొక్క నిబంధనల పట్ల ఖాతాదారులకు అవగాహన కలిగించుటకుగాను ఇతర చర్యలు తీసుకొందుము.

### 2.1.7 నిష్పక్షపాత విధానం ఆచరణ అమలు

ప్రమోటర్ / యజమాని / భాగస్వామి / భాగస్వాములు, వయస్సు, జాతి, లింగము, వైవాహిక హోదా, మతము లేదా వైకల్యము పట్ల మేము ఎటువంటి వివక్షత చూపము.

## 3. సమాచారము – పారదర్శకత

వడ్డీ రేట్లు, ఫీజుల, చార్జీల సమాచారాన్ని మీరు ఈ క్రింది విధంగా పొందవచ్చును

ఎ. మా శాఖలను లేదా సహాయ వేదికలను సంప్రదించడం ద్వారా

బి. మా వెబ్–సైట్ సందర్శించడం ద్వారా

సి. మా కార్యాలయంలో ఉండే సహాయక డెస్క్ / అధీకృత ఉద్యోగులను సంప్రదించడం ద్వారా

డి. మా శాఖలో లేదా మా వెబ్సైట్‌లో లభ్యమవుతున్న టారిఫ్ షెడ్యూల్‌ను (క్రిందనున్న 3.3 పేరా చూడండి) సంప్రదించడం ద్వారా.

### 3.1. సాధారణ విషయాలు

మేము:

ఎ. మీకు ప్రత్యేకించి ఎమ్ యస్ ఇల గురించి మరియు ఇతర అన్ని పథకముల గురించి సమాచారము అందిస్తాము.

బి. మా ఋణాల, ఉత్పత్తుల గురించి (అనగా నగదు పరపతి, టర్మ్ ఋణాలు, గ్యారంటీలు, బిల్ డిస్కౌంటింగ్ / కొనుగోలు, గ్యారంటీలు, లెటర్ ఆఫ్ క్రెడిట్ ) మా ఫీజులు, చార్జీలు ముఖ్య అంశాలకు సంబంధించిన సమాచారము మీకు అందచేస్తాం.

సి. మీరు ఎంపిక చేయు మా బ్యాంకు ఉత్పత్తులు మరియు సేవలను మీ అవసరాలకు అనుగుణముగా మలుచేందుకు చొరవ తీసుకుంటాం.

డి. మా ఉత్పత్తులు మరియు సేవలను మీకు ఏకరీతిలో కాక బహురీతులలో ఎలా అందచేస్తామో (అనగా ఉదా. ఎ టి ఎమ్‌ల ద్వారా, అంతర్జాలము ద్వారా, ఫోన్ ద్వారా, బ్రాంచుల ద్వారా ఈ విధముగా) వాటి గురించి ఇంకా ఎక్కువగా ఎలా పొందవచ్చో విపులముగా మీకు తెలియచేస్తాము.

ఇ. మా బ్యాంకు యొక్క చట్ట బద్ధమైన నియమముల మరియు అంతర్గత విధానములకు లోబడి మీ గుర్తింపు నిర్ధారణ చిరునామాలను సేకరిస్తాము.

## 3.2. వడ్డీరేట్లు

**మేము:**

ఎ. మీ డిపాజిట్ మరియు ఋణ ఖాతాల పైన వర్తింపచేయు వడ్డీరేట్లు తెలియచేస్తాం.

బి. ఋణములు స్థిరవడ్డీ రేట్ల పైన ఇవ్వబడినపుడు, ఏదేని వడ్డీరేటు పునర్గణన చేయు నిబంధన వివరములు, ఒప్పందమునందు ఉన్నయెడల మరియు దాని యొక్క అమలుచేయు తేది తెలియచేస్తాం.

సి. ఋణములు అస్థిర వడ్డీరేట్ల పైన ఇవ్వబడినపుడు, ఏరకమైన అస్థిర వడ్డీ రేటు మీయొక్క నిర్దేశిత రేటుకు సంధానము చేయబడునో మరియు మీ ఋణముపైన వాస్తవమైన వడ్డీరేటు నిర్ణయముచేయుటకు గాను వర్తింపబడు ప్రీమియం లేక తగ్గింపులు తెలియచేస్తాం.

డి. మీ ఋణములను స్థిర రేటు నుండి చలన రేటుకు అదేవిధముగా పరస్పర మార్పుచేసుకొనుటకు గల ఐచ్చికత ఖాతాదారుడు కలిగి ఉన్నాడా అను వివరములు మరియు దానికి గాను విధించు రుసుము తెలియచేస్తాం.

ఇ. మీ డిపాజిట్లపైన చెల్లించు వడ్డీ యొక్క కాల వ్యవధి లేదా మీ ఋణముల పైన చెల్లించవలసిన వడ్డీ చార్జీలు తెలియచేస్తాం.

ఎఫ్. మీ డిపాజిట్లకు మరియు ఋణ ఖాతాలకు వడ్డీరేట్లు వర్తింపచేయు విధానము మరియు ఆపైన వడ్డీరేట్ల గణన చేయు విధానము తెలియచేస్తాం.

### 3.2.1 వడ్డీరేట్ల నందు మార్పులు:

మా ఋణ ఉత్పత్తుల, వడ్డీ రేట్ల మరియు అస్థిర వడ్డీరేటుకు సంధానము చేయబడిన నిర్దేశిత రేటు మార్పులను నిర్ణయము తీసుకున్న 15 రోజులలో ఈ క్రింది విధముగా తెలియచేస్తాం.

1 లిఖిత పూర్వకముగా

2. సంక్షిప్త సందేశ సేవల ద్వారా

3. ఈ – మెయిల్ ద్వారా

మా యొక్క శాఖలనందు ఇట్టి సమాచారమును ప్రకటన బోర్డు ద్వారా ఇంకనూ బ్యాంకు వెబ్‌సైట్ ద్వారా తెలియపరుస్తాం.

### 3.3. టారిఫ్ షెడ్యూలు

### 3.3.1. రుసుములు మరియు చార్జీలు

ఎ. మీరు ఎంపిక చేసుకొనిన బ్యాంకు ఉత్పత్తుల మరియు సేవలకు అనువర్తించు అన్ని చార్జీలను తెలియచేస్తాం.

బి. సేవా చార్జీలు, ఇతర సర్వీసు చార్జీలు, బ్యాంకు బోర్డు ద్వారా కానీ మరియు సాధికార అధికారి చేత కానీ నిర్ధారింపబడతాయి. చార్జీలు సముచితంగా ఉంటాయి. అన్ని రకాల ఖాతాదారుల పట్ల నిష్పాక్షికంగా ఉంటాము.

సి. మా వెబ్-సైట్‌నందు టారిఫ్ షెడ్యూలు ఉంచుతాం మరియు మీ ఉపయోగార్ధం ప్రతి శాఖలోనూ ఉచితంగా లభ్యం అయ్యేలా చూస్తాం.

డి. ఉచితముగా బ్యాంకు చేత అందచేయబడు సేవల జాబితాను ప్రతి శాఖనందు అందుబాటులో ఉంచుతాం మరియు వెబ్-సైట్‌నందు కూడా ఉంచుతాం.

ఇ. మీరు ఎంపిక చేసుకున్న ఉత్పత్తి / సేవలకు గాను ఉండే నియమ నిబంధనల ఉల్లంఘనకు మరియు వాటిని పాటింపకపోవుట వలన మీకు విధింపబడు అపరాధ రుసుముల గురించి తెలియచేస్తాం.

ఎఫ్. బ్యాంకు శాఖను సాంకేతికముగా మెరుగుపరిచేటప్పుడు అయిన ఖర్చులను చార్జీలుగా విధించము.

### 3.3.2.రుసుములు మరియు చార్జీల నందు మార్పులు

ఒకవేళ ఫీజులను / చార్జీలను పెంచినా లేద కొత్త ఫీజును లేదా చార్జీని విధించినా వెబ్‌సైట్ ద్వారా / ఖాతా స్టేట్‌మెంట్ల ద్వారా / ఇ-మెయిల్ / సంక్షిప్త సందేశము ద్వారా / శాఖల ప్రకటన బోర్డుల మీద మార్పు చేసిన చార్జీలను అమలుచేయుటకు 30 రోజుల ముందుగా తెలియపరుస్తాం.

### 3.4. నియమ నిబంధనలు

ఎ. మీరు కోరుకున్న ఉత్పత్తులు / సేవలకు సంబంధించిన నియమ నిబంధనల గురించి తగు సలహాలను తెలియచేస్తాం.

బి. అన్ని నిబంధనలు మరియు షరతులు సాఫీగా ఉంటాయి. ప్రత్యేకించి, నామినేషన్ సౌకర్యం,ఇతర నిబంధనలు, విధుల గురించి స్పష్టమైన భాషలో తెలియచేస్తాం.

### 3.4.1. నియమ నిబంధనల మార్పులు

ఎ. నియమ నిబంధనలలో వచ్చిన ఏవేని మార్పులు, క్రింద చెప్పబడిన ఏదేని మాధ్యమాల ద్వారా సవరణ లేదా మార్పు చేయబడిన నియమ నిబంధనలు అమలుచేయబడుటకు నెలరోజులకు ముందుగా మీకు మేము:

1. లిఖిత పూర్వకముగా లేదా
2. స్టేట్‌మెంట్ ఆఫ్ అకౌంట్ ద్వారా
3. ఎస్ ఎమ్ ఎస్‌ల ద్వారా
4. ఇ-మెయిల్ ద్వారా

మీ సౌకర్యమైన పద్ధతిలో ఇట్టి మార్పులను తెలియచేస్తాము. ఇంకనూ మా వెబ్‌సైట్ ద్వారా మరియు బ్యాంకులోని ప్రకటన బోర్డు ద్వారా తెలియపరుస్తాం.

బి. సాధారణముగా, చేయబడు మార్పులు నెలరోజుల నోటీస్ ద్వారా తెలియపరుస్తాం.

సి. ఒకవేళ, ఇట్టి మార్పులు నోటీస్ ఇవ్వబడకుండా చేయబడినయెడల, 30 రోజులలోగా ఇట్టి మార్పు తెలియపరుస్తాం. ఒకవేళ, ఇట్టి మార్పు మీకు ప్రతికూలముగా ఉన్నయెడల, మీరు 60 రోజులలోపు మీ ఖాతాను రద్దుచేసుకొని వేరొక అర్హమైన ఖాతాకు ఏవిధమైన వడ్డీ లేదా సవరించిన చార్జీ చెల్లింపు లేకుండా మార్చుకొనవచ్చును.

## 4. గోప్యత మరియు గోపనీయత

ఎ. (మీరు మా వినియోగదారు లేదా ఖాతాను రద్దుచేసుకున్న వినియోగదారు అయినను) మీ వ్యక్తిగత, వ్యాపార / లావాదేవీల సమాచారాన్ని గోపనీయంగా, గోప్యంగా ఉంచుతాం. ఇట్టి గోపనీయత మరియు గోప్యత

ఈ దిగువ విధానాల/ సూత్రాల మీద ఆధారపడి ఉంటుంది. మీ ఖాతాల గురించి సమాచారం మరెవరికైనా, మా సమూహంలోని ఇతర సంస్థలకైనా అందించడం జరగదు. అయితే దీనికి కొన్ని మినహాయింపులు ఉన్నాయి.

1. ఒకవేళ, మీ సమాచారము,చట్ట ప్రకారము కోరబడినపుడు లేదా కావలిసివచ్చినపుడు మరియు మీ సమాచారము బ్యాంకింగ్ రెగ్యులేటర్ చేత కోరబడినపుడు లేదా కావలిసివచ్చినపుడు వెల్లడిచేస్తాము.

2. ఒకవేళ, మీ యొక్క సమాచారము ప్రజలకు వెల్లడిచేయుట విధిగా మారినపుడు వెల్లడిచేస్తాము.

3. ఒకవేళ, మీ యొక్క సమాచారము వెల్లడిచేయుట మా ప్రయోజనముగా ఉన్నపుడు (ఉదా. మోసములు నిరోధించేందుకు) అయినప్పటికి, మీ సమాచారము మరియు మీ బ్యాంకు ఖాతా సమాచారమును ఇచ్చుటకుగాను, దీనిని కారణముగా పేర్కొనము. (మీ పేరు మరియు చిరునామా కలుపుకొని) మీ సమూహ సహ-ఖాతాదారులను కలుపుకొని ఎవ్వరికి వెల్లడి చేయము. మా సమూహంలో ఉన్న ఏ ఇతర కంపెనీలకు అందించం.

4. వివరములు వెల్లడి చేయుటకు మాకు మీరు అధికారము ఇచ్చిన సందర్భములో వెల్లడి చేయుదుము.

బి. మేము, మీ వ్యక్తిగత మరియు వ్యాపార సమాచారమును, ఎవ్వరికైనా లేదా ఎవ్వరితోనైనా మమ్ములను కలుపుకొని మీరు అధికారికముగా నిర్ధేశించితే తప్ప, మార్కెటింగ్ ప్రయోజనముల కొరకు వినియోగించము

## 4.1. ఋణ సమాచార సంస్థలు ( క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు)

ఎ. మీరు పరపతి సౌకర్యమునకు దరఖాస్తు చేసినపుడు, మేము మీకు పరపతి సమాచార సంస్థల (క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు) గురించి వివరింతుము మరియు వారితో కూడి మాతో చేయబడు తనిఖీలు తద్వార వారు మాకు ఇచ్చు సమాచారముపైన మీకు ఇవ్వవబడు పరపతి సౌకర్యముల గురించి నిర్ణయిస్తాం.

బి. మీరు మానుండి పరపతి సౌకర్యము పొందినపుడు, ఇట్టి సమాచారమును, పరపతి సమాచార సంస్థలకు (క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు) తెలియచేస్తాం.

సి. మా నుండి మీరు పొందిన ఋణ సమాచారమును నవీకరించి కాలనియతి ప్రకారము నివేదికల ద్వారా ఋణ సమాచార సంస్థలకు ( క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు) తెలియచేస్తాం.

డి. ఋణ సమాచార సంస్థలకు(క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు) ఇచ్చిన సమాచారంలో ఈ క్రిందివి కూడా కలిసి ఉంటాయి.

1. వ్యక్తిగత ఋణాల క్రింద మీరు బకాయి పడిన చెల్లింపులు

2. చెల్లించాల్సిన సొమ్ములు వివాదాంలో ఉన్నా

ఇ. వైఫల్యం ఉన్న మీ ఋణ ఖాతా తదుపరి క్రమబద్ధీకరణ అయితే ఆ విషయాన్ని ఋణ సమాచార సంస్థలకు ఆ తదుపరి నెలవారీ నివేదికలో ఇట్టి సమాచారము నవీకరించడానికి తగు చర్యలు తీసుకుంటాము.

ఎఫ్. మీ ఖాతా వివరాలు ముఖ్యంగా ఉపప్రమాణికంగా ఉన్నది తర్వాత ప్రామాణికంగా అయితే లేదా క్రమబద్ధీకరణ అయినా లేదా మా సంతృప్తి మేరకు బందు అయినా నెలవారీగా ఋణ సమాచార సంస్థలకు ఇట్టి వివరాలు తెలియచేస్తాము.

జి. మేము, మీ అభ్యర్ధన మేరకు మరియు నిర్ణీత రుసుము చెల్లింపు పైన,ఋణ సమాచార సంస్థల (సి ఐ సి ) నుండి మేము పొందిన సమాచార ప్రతిని మీకు ఇస్తాము.

హెచ్. మేము, ఏకకాల పరిష్కార విధానము క్రింద ఋణమును చెల్లింపు చేసి మీ ఖాతాను బ్యాంకు నందు రద్దు చేసుకొనినపుడు ఋణ సమాచార సంస్థలకు ~~ఈ~~ విధముగా తెలియచేయుటవలన తిరిగి మీరు ఋణము పొందుటకు ఏర్పడు ప్రతికూల ప్రభావాలను మరియు మీరుభవిష్యత్తులో మానుండి లేదా ఇతర బ్యాంకులనుండి పరపతిని పొందుటకు ఏర్పడు ప్రభావము మీకు వివరిస్తాము.

## 5. ఋణముల మంజూరు

ఎ. మాయొక్క ఋణ విధానము, జాతీయ విధానపు, నియంత్రణ అంశాలను ప్రతిబింబిస్తుంది. మేము, బ్యాంకు సౌకర్యములను సేవలను సింగిల్ విండో ద్వారా కల్పించడానికి కృషి చేయుచున్నాము.

బి. సూక్ష్మ మరియు చిన్న సంస్థలకు మరియు వాటి పునరావాసమునకు ఇవ్వబడు ఋణముల గురించిన విధానపు అంశాలను మా వెబ్‌సైట్‌లో, మా శాఖలో అందుబాటులో ఉంచుతాము. దాని ప్రతిని కోరితే, నామమాత్రపు చార్జీ చెల్లిస్తే మీకు అందచేయడం జరుగుతుంది.

సి. రూ. 100 లక్షలు వరకు గరిష్ట ఋణం పొందే ప్రస్తుతం ఉన్న క్రొత్త సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల సేవా సంస్థలకు ఆర్హత గల బ్యాంకుల ద్వారా అందజేసే ప్రముఖంగా పిలిచే (క్రెడిట్ గ్యారంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో స్మాల్ ఎంటర్‌ప్రైజెస్) వారి ఋణ హామీ పథకం షరతుల ప్రకారము చెల్లించాల్సిన

చార్జీలు, ఆ పథకము క్రింద కలిగే లాభాల వివరాలను మీకు తెలియచేస్తాము.(చిల్లర వర్తకం, విద్యా సంస్థలకి, శిక్షణా సంస్థలకి, స్వయంశక్తి సంఘాలకి ఈ స్కీమ్ వర్తించదు.)

డి. ఏదైనా రాయితీ పథకము లేదా ఇతర క్రెడిట్ గ్యారంటీ పథకము ఋణమునకు వర్తిస్తే ఆ పథకమువివరాలను, అందుకై మీరు పాటించాల్సిన అంశాలను తెలియచేస్తాము.

ఇ. ఋణాలు తీసుకొనగోరే వారికి ఆర్థిక నిర్వహణ పట్ల అవగాహన పెంచడానికి కార్యక్రమాలను నిర్వహిస్తాము.

ఎఫ్. పరస్పర యోచనలను మరియు సూచనలను ఇచ్చుటకు మరియు స్వీకరించుటకుగాను, నిర్ణీతగడువుల్లో సూక్ష్మ మరియు చిన్న సంస్థల ఖాతాదారుల సమావేశములు నిర్వహించుటకుగాను కృషిచేస్తాము.

**5.1 దరఖాస్తు**

మేము చేయునది:

ఎ. ప్రమాణీకరింపబడిన, తేలికగా అర్థం చేసుకోగలిగే ఋణ దరఖాస్తులను ఉచితముగా లభించేలా చేస్తాము.

బి. ఋణములు పొందుటకు మీరు దరఖాస్తులను పూర్తిస్థాయిలో సమర్పించుటకు గాను దరఖాస్తుతో పాటు గమనిక పట్టికను (చెక్‌లిస్ట్) అందచేసి, అవసరమయిన పక్షంలో మీ ఋణ దరఖాస్తును నింపేందుకు సహాయం చేస్తాం. (చట్టపరమైన నియమావళి అవసరాల నిమిత్తం గమనిక పట్టిక తప్పనిసరి)

సి. దరఖాస్తు పత్రమును ఇచ్చేటపుడు వర్తించే వడ్డీరేట్లు, ఫీజులు/ ఛార్జీలు ఎవయినా వర్తిస్తే వాటిని ప్రక్రియకు అవసరమయితే వాటి గురించి, పూర్వ చెల్లింపు ఐచ్ఛికత, చార్జీల గురించిన సమచారం అందిస్తాం. మీ ప్రయోజనాలను ప్రభావితం చేసే ఏ ఇతర విషయాలున్నా, సి జి టి ఎమ్ యస్ ఇ హామీ యొక్క లభ్యత ఉన్నా తెలియచేస్తాం. అందువల్ల మీరు, ఇతర బ్యాంకులతో సమాచారాన్ని పోల్చుకుని తెలివైన నిర్ణయం తీసుకోవచ్చు.

డి. మీ ఋణ దరఖాస్తు ఆన్‌లైన్ ద్వారా లేదా కౌంటర్ వద్ద అందుకున్నట్లు లిఖిత పూర్వకముగా తెలియచేస్తాం మరియు ఇవ్వబడిన మీ ఋణ ధరఖాస్తు పరిష్కారము చేయబడు సమయమును తెలియచేస్తాం.

ఇ. దరఖాస్తు చేసే సమయంలో, పరపతి మంజూరు ప్రక్రియకు అవసరమైన అన్ని వివరాలను సాధారణంగా సేకరిస్తాం. అదనముగా సమాచారము కావలిసి వచ్చినపుడు, దరఖాస్తు ఇవ్వబడిన ఏడు రోజులలోగా మిమ్ములను సంప్రదిస్తాము.

ఎఫ్. బాగా నిర్వహించిన లోన్ మిగితా నవీకరణ సమయంలో, మా వద్ద లేని అదనపు సమాచారము మాత్రమే అడుగుతాం.

జి. ప్రస్తుతం మీరు వాడే ఋణ సౌకర్యాలకి చెందిన ముఖ్య నియమాలు షరతులు (ఎమ్ ఐ టి సి ) తెలియచేస్తాం.

హెచ్. మీ ఋణ దరఖాస్తు పరిస్థితిని ఆన్‌లైన్ ద్వారా తెలుసుకొనేందుకు ప్రయత్నిస్తాం.

ఐ. 5 లక్షల రూపాయల లోపు ఋణాల విషయంలో ఎటువంటి ప్రాసెసింగ్ ఫీజు వసూలు చేయరు.

జె. పరపతి పరిమితి లేదా ప్రస్తుతం ఉన్న పరపతి పరిమితిని 5 లక్షల రూపాయలకు దరఖాస్తు చేసుకుంటే, రెండు వారాల లోపు పరిష్కరిస్తాం. ఒకవేళ 5 లక్షల నుంచి 25 లక్షల రూపాయల పరపతి పరిమితి దరఖాస్తు అయితే మూడువారాల లోపు మరియు పరపతి పరిమితి 25 లక్షల రూపాయలకు పైబడి ఉంటే ఆరు వారాల లోపు పరిష్కరిస్తాం. అయితే దరఖాస్తు అన్ని విధాలుగా పూర్తిచేసి, గమనిక పట్టికలో సూచించిన పత్రాలను జతచేసి ఉండాలి

## 5.2. పరపతి అంచనా

### ఎ. మేము:

1. మిమ్మల్ని మా ఉద్యోగులు లేదా మాచే నియమించబడిన ఏజన్సీల ద్వారా కలిసి మీ దరఖాస్తులో ఇవ్వబడిన వివరాలను పరిశీలిస్తాం. ఈ ప్రయోజనం కోసం మిమ్మల్ని మీ వ్యాపార ప్రదేశంలో కాని లేదా నివాసం దగ్గర కానీ కలవవచ్చు.

2. ఋణసౌకర్యము కల్పించుటకు ముందు లేదా మీ ఓవర డ్రాఫ్టు పెంచే ముందు లేదా ఋణ సౌకర్యము పెంచే ముందు మీరు చెల్లించగలరో లేదో అంచనా వేసి శ్రద్ధతో మదింపు చేస్తాం.

3. మీరిచ్చిన విషయాల హేతుబద్ధత గురించి సంతృప్తి పరచుకుంటాం.

**4.** మీ ఋణ అవసరాలను అంచనా వేయడంలో మీ వ్యాపార ఖాతానుగుణంగ వలయసంచారంగా లేక గరిష్ట కనిష్టంగా గల అవసరాలను గుర్తించి ఋణ పరిమితిని నిర్ధారిస్తాం.

**బి. ఈ అంచనాలలో కింద సూచించినవి కూడా ఉండవచ్చు.**

**1.** ఋణము దేని గురించి తీసుకుంటున్నారు.

**2.** మీ వ్యాపార ప్రణాళిక

**3.** మీ వ్యాపార నగదు లావాదేవీలు, లాభదాయకత మరియు ప్రస్తుత ఆర్థిక నిబద్ధత నిబద్ధతల ఖాతా స్టేట్‌మెంట్లను జతపరచడం.

**4.** మీ వ్యక్తిగత ఆర్థిక నిబద్ధతలను ఎలా నిర్వహించేవారు

**5.** గతములో మీ ఆర్థిక స్థితిగతులను నిర్వహించిన తీరు

**6.** పరపతి నిర్దేశక ఏజెన్సీల ద్వారా లభించే సమాచారము.

**7.** పరపతి రేటింగ్ ఏజన్సీలు ఏవయినా ఉంటే వాటి ద్వారా కేటాయించబడిన రేటింగ్స్

**8.** ఋణదాతలు / పరపతిదారులు మొదలగు వారి నుండి లభించే సమాచారము.

**9.** మార్కెట్ నివేదికలు

**10.** ప్లాంట్ మరియు యంత్రములు లేదా స్థిరాస్తి హామీగా ఇవ్వబడు సందర్భములో, మాచే ఎంపిక చేయబడిన ఇంజనీర్ / న్యాయవాదిచే చేయబడు తూలనాత్మక నివేదిక మరియు చట్టబద్ధత కలిగిన హామీ నివేదిక.

**11.** ఖాతాదారుడి ఋణమునకు సి జి టి ఎమ్ యస్ ఇ హామీ వర్తించునపుడు, దీని క్రింద భద్రత కల్పన

**12.** సంబంధిత ఇతర సమాచారము

**సి. మేము:**

**1.** రూ. 10 లక్షల ఋణము కల్పించబడినపుడు లేదా భారతీయ రిజర్వ్ బ్యాంకు నిర్ధారించిన మొత్తము వరకు పరపతికి కొలేట్రల్ కోసం బలవంతము చేయము.

**2.** ఒకవేళ, మేము మీ గత ఆర్థిక చరిత్ర గురించి సంతృప్తి చెంది, ఆర్థిక పరిస్థితి ధృఢంగా,బాగా ఉందని భావిస్తే 25 లక్షల రూపాయల వరకు కొలేట్రల్ అక్కరలేని ఋణమివ్వడానికి పరిశీలిస్తాము.

3. క్రెడిట్ గ్యారంటీ ఫండ్ ట్రస్ట్ యొక్క క్రెడిట్ గ్యారంటీ సూక్ష్మ మరియు చిన్న తరహాకు చెందిన మీకు 100 లక్షల లోపు ఋణ సౌకర్యాలు ఇచ్చేటప్పుడు ఇఎఖీఋఉ స్కీములో చేర్చుటకు మీ అంగీకారం కోరతాం.

4. మీరు చూపించిన వార్షిక టర్నోవర్‌లో కనీసం 20 శాతం గుణించి, నిర్వాహక పెట్టుబడిగా సూక్ష్మ చిన్న తరహా ఉత్పాదక సంస్థలకు ఇస్తాం.

5. ఉత్పాదకాలు చూపించిన అంశాలను దాటి ఉన్నా లేదా నిర్వాహక పెట్టుబడి తొలి అంచనా సరిపోదని భావించినా అందుకు మీరు తగిన ఆధారాలు అందించినప్పుడు నిర్వాహక పెట్టుబడి పరిమితులను సముచితంగా పెంచేందుకు మీ అభ్యర్ధనను పరిశీలిస్తాం.

**డి. గ్యారంటీ**

మేము మీ కోసం ఇతరుల నుండి గ్యారంటీ కానీ, ఇతర సెక్యూరిటీ కాని, అంగీకరించాలంటే మీ అనుమతితో మీ ఆర్థిక పరిస్థితి గురించి గోపనీయ సమాచారం, గ్యారంటీదారునికి లేక వారి న్యాయ సలహాదారుకి ఇస్తాము. దానితో పాటు మేము:

1. వారిని ప్రోత్సహించి స్వయంగా న్యాయపర సలహాను తీసుకుని వారి నిబద్ధతలను అవగాహన చేసుకోమని, వారినిర్ణయం వల్ల ఎదురుపడే ఫలితాలను. (సముచితమైన పత్రాలను మేం వారిని సంతకం చేయమని కోరుతాం. ఈ సిఫారసు స్పష్టంగా తప్పనిసరి నోటీసుగా ఉంటుంది.) వివరిస్తాం.

2. గ్యారంటీ లేదా ఇతర సెక్యూరిటీలు ఇవ్వడం వలన వారు మీరు తీసుకొన్న పరపతి సౌకర్యాలకి బాధ్యులవుతారని వివరిస్తాం.

3. మీరు పొందిన ఋణ సౌకర్యాలకు చెందిన నిబంధనలు, షరతులకు చెందిన ఋణ ఒప్పంద పత్రాన్ని హామీదారుకు ఇస్తాము.

4. మీ గడువుకు గల ఋణం / డిమాండ్ లోన్‌కి చెందిన ఖాతా నివేదక వార్షిక ప్రతిని హామీదారుడికి పంపిస్తాము.

## 5.3. మంజూరు / తిరస్కరణ

**మేము:**

ఎ. పరపతి సౌకర్యము మంజూరు చేసినందుకుగాను, "క్విడ్‌ప్రోక్వ్యో" గా ధరావతు ఉంచమని బలవంతము చేయము.

బి. మీకు, ఓవర్ డ్రాఫ్టు ఇచ్చేటప్పుడు లేదా ప్రస్తుతము ఉన్న ఓవర్ డ్రాఫ్టు పరిమితిని పెంచేటప్పుడు, మీ ఓవర్ డ్రాఫ్టును డిమాండ్ ద్వారానో లేదా వేరే విధముగానా అన్న విషయాన్ని తెలియపరుస్తాము.

సి. లిఖితపూర్వక నియమ నిబంధనలను, పరపతి సౌకర్యాలను అంగీకరించని వాటికి నిబద్ధమై ఉండే ఇతర నిబంధనలను (హెచ్చరికలను) చూసి వాటిని ధృవీకరించి, ఒక ప్రతిని అందచేస్తాం.

డి. సమర్పించిన ఋణ పత్రాలకు సంబంధించి వాటి అధీకృత ప్రతులను అందులో పేర్కొన్న వాటి అనుబంధ ప్రతులను ఉచితంగా ఇస్తాము. పట్టికలో పేర్కొంటాము.

ఇ. ఋణ లేదా పరపతి వసతికి మీరు చేసుకున్న అభ్యర్థన సమ్మతింపబడని కారణములను మీకు లిఖితపూర్వకముగా తెలియచేస్తాము.

ఎఫ్. ఋణం మంజూరుకు మేము రేటింగ్ విధానమును అనుసరిస్తాము. దీని వివరాలు మీకు తెలయచేస్తాము.

జి. అపరాధ రుసుము విధించకుండా 50 లక్షల రూపాయల ఋణాలకు ముందస్తు చెల్లింపును అనుమతిస్తాం.

హెచ్. ఫ్లోటింగ్ ఛార్జీ ఋణాలను అపరాధ రుసుము లేకుండా ముందస్తు చెల్లింపుకై అనుమతించము.

ఐ. మంజూరైనఋణపంపిణీని అన్ని షరతులను,నియమ నిబంధనలను ఆ ఋణానికి వర్తించే వాటిని పాటించినట్లయితే రెండు పనిదినాల్లోగా ముగిస్తాం.

జె. మీ అమార్టైజేషన్ షెడ్యూల్ ( లోన్ గడువులో ప్రిన్సిపల్ వడ్డీ) చెల్లించాల్సిన షెడ్యూల్ మీకు అందచేయుట

కె. మీకందించిన మంజూరు పత్రంలో విధించిన నియమ నిబంధనలన మేరకు కాలక్రమగతంగా సమీక్షించి పునర్నవీకరించే వసతి కల్పిస్తాం.

## 5.4 కేంద్రీయ నమోదు (సెంట్రల్ రిజిస్ట్రీ:)

ఋణ సౌకర్యం పొందాక మీకు కేంద్రీయ నమోదు రికార్డులు అందుబాటులో ఉండడం గురించి మీకు తెలియచేస్తాం. ముఖ్యమైన లేదా కొలెట్రల్ సెక్యూరిటీగా ఉంచబడిన అట్టి ఆస్తితో వ్యవహరించే ఋణదాత లేక ఎవరైనా ఆ రికార్డులను తనిఖీ చేయవచ్చును.

## 5.5. పంపిణీ అనంతరం

**మేము:**

ఎ. ఋణ మంజూరు నియమ నిబంధనలకు లోబడి, బ్యాంకుకు సమాచారం తెలిస్తే తప్ప మేము మీ మీ వ్యాపార వ్యవహారాలలో జోక్యం కల్పించుకోం.

బి. మా పర్యవేక్షణ ప్రక్రియ నిర్మాణాత్మకముగానూ, సానుభూతిపరంగానూ ఉండి, మీరు మాతో వాలాదేవీలు నిర్వహిస్తున్నప్పుడు ఎదురయ్యే ఇబ్బందులను తొలగించేందుకు పాటుపడతాం.

సి. ఇతర ఋణ సంస్థలనుండి మీరు పొందిన ఋణ వివరాలను తెలియచేయమని కోరతాము.

డి. మీనుండి ఎప్పుడు దిగువ పేర్కొనిన సమాచారం అందుకొంటుంటాం.

1. సరుకు మరియు వ్యాపారము కొనసాగుతున్న కాలమునకు, కాలానుగుణ మరియు ఇతర స్టేట్‌మెంట్లు.
2. మీ వ్యాపార ప్రణాళికను వాస్తవ ఫలితాలతో జతచేస్తూ తులనాత్మక భవిష్యత్తును కోరడం
3. మీయొక్క వ్యాపార ప్రణాళికలో ముఖ్యమైన అంశాల ప్రగతి
4. వార్షిక ఖాతాలు – ఆస్థి అప్పుల పట్టీ మరియు లాభ నష్టాల ఖాతాలు మరియు ఇతర ఆధార పత్రాలు
5. మీ పరపతిదార్ల, ఋణదాతలను వయోపరిమితి ఆధారంగా విశ్లేషించడం, ఉన్న మొత్తాలను విశ్లేషించడం.

ఇ. ఆమోదిత రక్షణ విధానాలు పాటించి మీ పరిమితులకు లోబడి అన్ని చెల్లింపులకు అనుమతించడం

ఎఫ్. మీ వ్యాపార పరిస్థితులు మారితే, మేము మీ దగ్గర్నుంచి అవసరమయిన సమాచారాన్ని కోరి తీసుకుంటాం

జి. మీ నుంచి కానీ లేదా మీ బ్యాంకు / ఆర్థిక సంస్థ నుండి మీ ఖాతాను తీసేసుకుంటారని ప్రతిపాదనలు తెలిపిన రెండు వారాల లోనే ఋణఖాతా బదలీ అభ్యర్థన గురించిన నిర్ణయాన్ని అంగీకారాన్ని కాని ఇతరంగా కాని తెలియచేస్తాం.

హెచ్. న్యాయపరమైన హక్కులు లేదా ఇతర క్లెయిమ్‌లు ఉంటే తప్ప 15 రోజులు దాటకుండానే, మీరు ఋణం తిరిగి చెల్లించిన వెంటనే అన్ని సెక్యూరిటీలను విడుదల చేస్తాం. సెట్ ఆఫ్ హక్కును వినియోగించుకునే పక్షంలో మీరు చెల్లించాల్సిన / పరిష్కరించుకోవాల్సిన సంబంధిత క్లెయిమ్‌కు సంబంధించిన సెక్యూరిటీ పత్రాలను మేము ఉంచుకుంటాము.

ఐ. మీ అభ్యర్థన అందిన రోజే బట్వాడాలను/ కుదువలను (ప్లెడ్జ్) అమలు చేస్తా ము.

జె. సెక్యూరిటీ ఇచ్చిన 24 గంటలలోగా, మంజూరు పరిమితిబట్టి ఋణ పెంపుదలను వాడే అధికారాన్ని మంజూరు చేస్తాం.

కె. ఖాతాల నిర్వహణకుగాను క్రమానుగత స్టేట్‌మెంట్లను ఏర్పాటుచేయుటకు అదనముగా, మీ టర్మ్‌లోన్ల /డిమాండ్ లోన్ ఖాతాల వార్షిక స్టేట్‌మెంట్లను కూడా ఏర్పాటుచేయుదుము

ఎల్. ఋణ నివేదిక కావాలని తరుచుగా కోరితే చార్జీల పట్టిక ప్రకారం చార్జీ చెల్లిస్తే ఋణ నివేదిక ఇస్తాము

ఎమ్. ఈ క్రింద చెప్పబడిన ఒకటి అంతకంటె ఎక్కువ మాధ్యమాల ద్వారా మీ ప్రగతిని పర్యవేక్షణ చేస్తాము

1. మీ వద్ద ఉండే స్టాకుల కాలక్రమ స్టేట్‌మెంట్లను పరిశీలిస్తాము.

2. మాతో ఉండే ఖాతా లావాదేవీలను గమనిస్తాము.

3. మా ఆర్థిక సహాయము చేత కొనుగోలు చేయబడి మీ స్థావరములో సరుకులు / అస్తులను మా ఉద్యోగులు లేదా అధీకృత ప్రతినిధులు తనిఖీకి సందర్శిస్తారు.

4. మీ వ్యాపార నిర్వహణ గురించి అవసరమయితే మార్కెట్ నివేదికలు తెప్పించుకుంటాము.

ఎన్. మీ ఖాతా నిరంతరము క్రమము తప్పి ఉండుటము నిరంతరము కొనుసాగుతూ, నిరర్థక ఆస్తిగా ( ఎన్ పి ఏ) పరిణమించు సంకేతాలను కనపరిస్తే, సకాలంలో మీకు మీ వ్యవహారాలపైన తెలియచేయడానికి కృ షిచేయడంతో పాటు ఇతర క్లిష్టమైన ప్రాధాన్యాలను మీ ఖాతా స్థితితో పాటు ఉత్తరాల / మెయిల్ ద్వారా తెలియచేస్తాము.

ఓ. ఒప్పందం ప్రకారం చర్యలు తీసుకోమని, చెల్లింపులు చేయమని ఋణం చెల్లింపు చేయమని అదనపు హామీలు ఇవ్వమని మీకు ముందుగా నోటీసు ఇస్తాము.

### 5.6. నిధులకు సంబంధించని సౌకర్యాలు:

క్యాపిటల్ ఎక్విప్‌మెంట్ ముడిసరుకులు, నిత్య వాడకంలో వస్తువులను కొనడానికి లెటర్ ఆఫ్ క్రెడిట్ లు జారీచేయడం, అడ్వయిజ్ చేయడం, డిస్కౌంటింగ్, ఖాయపర్చడం వంటి నిధులకు సంబంధించని సౌకర్యాలను ఇస్తాము. లెటర్ అఫ్ క్రెడిట్, గ్యారంటీ కలెక్షన్ వంటివి, జాతీయ చట్టాల అంశాలతో పాటు ఇంటర్నేషనల్ చాంబర్ ఆఫ్ కామర్స్ రూల్స్ పబ్లికేషన్స్‌ని పాటించాలి. వాటిని మీరు అంగీకరించాలి.

### 5.7. భీమా:

ఎ. మేము భీమా కంపెనీకి ఏజెంట్‌గా ఉంటే భీమా వివరాలు తెలియచేస్తాము.

బి. భీమా ప్రొడక్టులను తీసుకోవడానికి మీ వ్రాతపూర్వక అనుమతిని తీసుకుంటాము.

సి. మీరు పొందిన ఋణానికి మీరు మాతో ఉంచిన హామీ పత్రాలకు ఒక నిర్దిష్ట భీమా ప్రొవైడర్ నుండి భీమా తీసుకోమని మిమ్మల్ని నిర్బంధించం.

### 5.8. ఆర్థిక సమస్యలు / ఇబ్బందులు:

మేము మీకు ఏ విధముగా సహాయము చేయగలం అంటే:

**5.8.1.** ఆర్థిక ఇబ్బందులుండే సందర్భాలను సానుభూతితో సానుకూలంగా స్పందిస్తాము. సమస్యలను ఆరంభములోనే గుర్తించి సాధ్యమయినంత త్వరలో మాకు తెలియచేయండి. మీ సమస్యల పట్ల మాకు అవగాహన ఉంటే లిఖితపూర్వకముగా తెలియచేస్తాము. ఇంకా త్వరగా తెలియచేయలని భావిస్తే ఫోన్, ఫ్యాక్స్ లేదా ఇ–మెయిల్ ద్వారా సంప్రదిస్తాము.

**5.8.2. ప్రత్యేకించి ఏం జరుగుతుందో మీరు తెలియచేయనప్పుడు కూడా, మీ పట్ల మాకు శ్రద్ధ ఉందని కింది పట్టిక తెలియచేస్తుంది.**

ఎ. వాణిజ్య ఉత్పత్తిని ఆరంభించుటనందు జాప్యము మరియు వ్యయము అధికమవడం

బి. సరుకు స్టేట్‌మెంట్, పునరుద్ధరణ సమాచారము, ఆడిట్ చేయబడిన ఆర్థిక స్టేట్‌మెంట్స్ మొదలగునవి సమర్పించుటనందు అసాధారణ జాప్యము అయితే.

సి. మీ క్యాష్ క్రెడిట్ /కరెంట్ ఖాతాలో చెక్కులు తరుచు నిరాకరింపబడుతుంటే

డి. తరచూ అంగీకరింపబడిన మంజూరు పరిమితులు దాటుతున్నట్లయితే

ఇ. సరియగు వివరణ లేకుండా, భారీ స్థాయిలో మీ వ్యాపారము నందు మార్పులు చోటుచేసుకొంటున్నట్లయితే.

ఎఫ్. అకారణముగా దీర్ఘకాలం పాటు పని నిలిపివేత / తాత్కాలికముగా నిలిపివేయుట ఉన్నట్లయితే

జి. మీ వ్యాపారము నష్టాలలో కూరుకుపోయినా

హెచ్. ఆకస్మికముగా వ్యాపార భాగస్వామిని, తోటి వ్యవస్థాపకుని లేదా కీలక వినియోగదారుని లేదా ఉద్యోగిని కోల్పోయినా

ప్రాధమిక కార్యకలాపాల్లో మార్పుచేసినా, మీ వ్యాపారములో పెద్ద భాగము అమ్మినా

జె. మాతో అంగీకరించిన విధముగా కాక మాచేత మంజూరు చేయబడిన ఋణ / పరపతి సౌకర్యములు వేరే ప్రయోజనములకు వినియోగము లేదా ఇట్టి నిధులను వేరే విధముగా మళ్లింపు చేసినా.

కె. నిర్ధారిత వ్యవధిలో వడ్డీ చెల్లింపు జరుపకపోయినా

ఎల్. అంగీకరించిన ఋణము చెల్లింపు షెడ్యూలుకు కట్టుబడి ఉండకపోయినా.

ఎమ్. మీ వినియోగదారుల మీద డ్రా చేసిన బిల్లులు తరచు చెల్లింపులు జరగకపోయినా.

ఎన్. సరఫరాదారుల బిల్లులను మీరు తరచూ మన్నించకపోతే.

ఓ. మీ తరఫున మేము జారీచేసిన గ్యారంటీలు తరచుగా మన్నించకపోవడం

పి. మీ ఖాతాలో టర్నోవర్‌తో సమంగా కాకుండా అధికంగా బాకీలు / బాకీదార్ల సంఖ్య పెరగడము.

క్యూ. మీ ఖాతాద్వారా అన్ని అమ్మకాలు జరగకపోయినా.

ఆర్. ఋణ ఒప్పందములో ఉండే షరతులు పాటించకపోయినా.

యస్. సమయానికి అంగీకరించిన సమాచారమును అందచేయకుండుట.

టి. మీ వ్యాపారమును పరిసమాప్తి చేయుటకు మరో ఋణదాత అర్జీ తెచ్చినపుడు లేదా ఇతర చట్టపరమైన చర్యలు తీసుకున్నా.

**5.8.3. మీరు ఇబ్బందులను / సమస్యలను అధిగమించుటకు అన్ని విధాలుగా సహాయం చేస్తాం.**

మీ చురుకైన సహకారముతో మీ ఆర్థిక ఇబ్బందులను దాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసి, అంగీకరించిన అంశాలను లిఖితపూర్వకంగా తెలియచేస్తాం.

**5.8.4. పరపతి సంప్రదింపుల సేవలనందిస్తూ, మీ ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు సహాయపడతాం.**

**5.8.5.**

ఎ. మీరు కష్టములో ఉన్నపుడు, మీరు కోరినయెడల, మీ సలహాదారులతో పనిచేయడానికి సిద్ధపడతాం. మీరు విశ్వాసంతో అన్ని విషయాలను తెలియచేస్తే, మీ ఒప్పందాన్ని మాతో ఉంచుకొని అవసరమయిన మార్పులను సత్వరమే చేస్తాము.

బి. మేము మీ మరింత ఆర్థిక సమాచారమును / నిబద్ధతలను మీ నుండి గ్రహించి, మీ సమస్యలను అర్థం చేసుకొనేందకు పనిచేస్తాం.

**5.9. ఖాయిలా పడిన సూక్ష్మ చిన్న తరహా సంస్థల పోషణ, ఋణ పునః ర్నిర్మాణము**

**5.9.1** మీఋణ ఖాతా మూడు నెలలు లేదా అంతకుమించి నిరర్థకంగా ఉన్నా లేదా గత గణన సంవత్సరము నందు ఏర్పడిన సంచిత నష్టములు మీయొక్క నికర విలువలో 50% వరకు ఉండి, మీ ఖాతా చెల్లింపుచేయు స్థోమతలేని దశకు చేరినా లేదా మీ యూనిట్ ఖాయిలా పడిందని భావించినా ఋణ పునర్నిర్మాణత అభ్యర్థన పరిశీలిస్తాం.

**బ్యాంకు నిబంధనలకు కట్టుబడి మేము:**

ఎ. భరణ శక్తి / భరణ శక్తి సామర్ధ్యాలను మొదట గమనిస్తాం. మీ యూనిట్ ఖాయిలా పడునా లేదా అను విషయముపై మా అభిప్రాయములు ఖాయిలాపడిన మూడునెలల్లో తెలియచేస్తాం.

బి. ఒకవేళ మీ యూనిట్‌కి శక్తి సామర్ధ్యాలుంటే, పునరుద్ధరణకు అవసరమైన చర్యలు చేపడతాము.

సి. మీ యూనిట్‌కు భరణ శక్తి సామర్ధ్యం ఉండి కన్సోర్టియం / బహుళ బ్యాంకు ఒప్పందంలో ఉండి, మాకు రావల్సిన వాటా గరిష్టంగా ఉన్నా పునర్‌నిర్మిత ప్యాకేజీని అమలుచేసేందుకు ప్రయత్నిస్తాం.

డి. భారతీయ రిజర్వ్ బ్యాంకు నిబంధనల మేరకు మీ సహకారంతో పునరావాస ప్యాకేజీ, మీ అభ్యర్థన అందిన తేదినుండి 60 రోజుల లోగా అమలుచేస్తాం.

ఇ. మీ యూనిట్‌కి శక్తి సామర్ధ్యాలు లేవని గమనిస్తే , మీకు మా ఉన్నత అధికారులముందు ఈ అంశాన్ని సమర్పించడానికి అవకాశం కలుగచేస్తాం.

**5.9.3.** పునరావాస పథకం విజయం సాధించదని మేం భావించినట్లయితే, దానికి కారణాలను వివరిస్తాం. మీకు, మీ సలహాదారులను, ఇతర అవకాశాలను పరిశీలించమని కోరతాం.

**5.9.4.** మనం ఒప్పందం కుదుర్చుకోకపోతే మా సహకారం సాధ్యపడదని స్పష్టం చేస్తాం. ఎప్పటినుండి సహకారం అందించమో తెలియచేస్తాం.

**5.10.** ఏకకాల పరిష్కారము (one time settlement)

ఎ. బాకీల చెల్లింపుకు ఏకకాల పరిష్కారము (ఓటియస్) వస్తే ఆ సౌకర్య వివరాలు మీకు తెలియచేస్తాం.

బి. మీకు ఇచ్చే ఏకకాల పరిష్కారము (ఓటియస్) షరతులు మీకు తెలియచేస్తాం.

సి. మీకు ఇచ్చే ఏకకాల పరిష్కార ప్రతిపాదన (ఓటియస్) నియమ నిబంధనలు వ్రాతపూర్వకముగా తెలియపరుస్తాం.

డి. ఈ పథకమునకు ధరఖాస్తు చేసుకొనుటకు మరియు ఈ పథకము యొక్క ప్రయోజనము పొందటానికి మీకు సమంజసమైన సమయమును అనుమతిస్తాం.

ఇ. ఏకకాల పరిష్కార ప్రతిపాదన (ఓటియస్) సమ్మతిస్తే, ఇట్టి పరిష్కారము వల్ల ఋణ సమాచార సంస్థ (క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీ) నిర్వహించే మీ ఋణ చరిత్ర ప్రభావం గురించి మీకు తెలియచేస్తాం.

## 5.11. ఋణములు / ఋణ బాకీల విక్రయము

ఎ. మీ ఋణములను/ ఋణ బకాయిలను ఇతర అనుషంగిక సంస్థలకు విక్రయిస్తే , వారి పేరు మరియు సంప్రదించవలసిన వివరములు మరియు వారికి బదిలీచేసిన మీ ఋణము/ఋణ బకాయిల వివరములను తెలియచేస్తాం. సాధారణముగా, ప్రామాణికత లేని ఋణములను / ఋణ బకాయిలను ఆస్తుల పునరుద్ధరణ సంస్థలకు (ఏ ఆర్ సి) లకు విక్రయిస్తాం.

బి. ఇటువంటి సందర్భములలో, మీరు ఈ విధముగా బదిలీ చేయబడిన ఋణమును / ఋణ బకాయిని అట్టి సంస్థలకు చెల్లింపుచేయాలి.

సి. మీ ఋణములు/ ఋణ బకాయిలు బదిలీ చేయబడిన అనుషంగిక సంస్థ, మీ పరపతి సమాచారమును ఋణ సమాచార సంస్థకు (క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీ) నివేదించడాన్ని కొనసాగిస్తుంది.

డి. ఈ విధముగా మేము బదిలీ చేసిన ఋణము / ఋణ బకాయి వ్యవహారము పట్ల మీరు ఫిర్యాదు చేయాలనుకుంటే మేము సహాయము చేస్తాం

# 6. బకాయిల సేకరణ మరియు హామీ ఆస్తులను స్వాధీనపరచుకొను విధానము

## 6.1. బకాయిల సేకరణ

ఎ. మేము ఋణం ఇచ్చినప్పుడు, సొమ్ము ఏ రకంగా ఎంతకాలంలో తిరిగి చెల్లించాలో మీకు వివరిస్తాం. ఒకవేళ తిరిగి చెల్లింపు క్రమానికి కట్టుబడి ఉండకపోతే చట్టాలకు లోబడి ప్రక్రియ అమలుచేసి ఋణ మంజూరు చేసిన మొత్తాన్ని రాబట్టుకుంటాం.

బి. బకాయిల సేకరణకు ఆస్తులను స్వాధీనపర్చుకొనుటకు మేము బ్యాంకు మండలి ఆమోదించిన విధానమును కలిగి ఉంటాం. మేము బకాయిల సేకరణ చేసుకోవడానికి ప్రతినిధులను ఏర్పాటుచేసుకుంటాం.

సి. మేము, బకాయిల సేకరణ చేసుకోవడానికి, అన్ని సంబంధిత చట్టాలు, రెగ్యులేషన్స్, మార్గదర్శకములు మరియు ఆమోదాలను, షరతులను, లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ మొదలగునవి పరిగణించి ప్రతినిధులను ఏర్పాటుచేసుకుంటాం.

డి. బకాయిలు వసూలు చేసే ప్రతినిధులు వారి బాధ్యతలను మృదువుగా మరియు జాగ్రత్తగా నిర్వర్తన చేయడానికి తగిన విధముగా శిక్షణ ఇస్తాం.

ఇ. ఈ ప్రక్రియ నందు మీకు నోటీస్ పంపడం లేదా వ్యక్తిగతంగా మిమ్మల్ని కలవడం తర్వాత సెక్యూరిటీని స్వాధీనం చేసుకోవడం ఉంటుంది.

ఎఫ్. ఋణం బాకీ చెల్లించనిచో, కేసును రికవరీ ఏజెంట్ దృష్టికి తీసుకుని వెళ్లి రికవరీ ప్రొసీడింగ్స్ ఆరంభించినట్లు మీకు తెలియచేస్తాం.

జి. రికవరీ ప్రొసీడింగ్స్ ఆరంభించాక, దానిపై మీకు ఫిర్యాదు ఉంటే మా సహాయ వేదికను సంప్రదించమని కోరుతాము.

హెచ్. బ్యాంకు సిబ్బంది, వసూలు ఏజెంటు నియమావళికి విరుద్ధముగా, అక్రమంగా ప్రవర్తిస్తే దర్యాప్తు చేసి దానిపై మా నిర్ణయాలను మీ ఫిర్యాదు అందిన ఒక నెలలో మీకు మా చర్యలను తెలియచేస్తాం. సరైన కారణం ఉంటే మీకు కల్గిన నష్టానికి పరిహారమిస్తాము.

## 6.2 బకాయిల సేకరణ మరియు హామీ ఆస్తుల స్వాధీకరణ విధానము

మేము, బకాయిల సేకరణ మరియు ఆస్తుల స్వాధీకరణ చట్ట ప్రకారము అమలుచేస్తాం. బకాయిల సేకరణ విధి విధానాలు వెబ్‌సైట్ నందు ప్రదర్శిస్తాం మరియు విధి విధానముల ప్రతి ఒకటి మా బ్యాంకు శాఖనందు మీ పరిశీలనకు గాను ఉంచుతాము.

ఎ. మా సేకరణ విధానం అంతా మన్నన, మర్యాదపూర్వక ప్రవర్తన, ప్రాధేయత మీద ఆధారపడి ఉంటుంది. వినియోగదారులలో విశ్వాసం పెంపొందించడం, దీర్ఘకాల సంబంధం నిలుపుకోవడం వంటి వాటి పట్ల మాకు విశ్వాసం ఉంది. మా విధానానుసారంగా:

1. బాకీల గురించి పూర్తి సమాచారాన్ని ఇచ్చి వాటి చెల్లింపుకు తగిన నోటీసు ఇస్తాం.

2. ఋణ వసూలు చర్యలు మీపై ఆరంభించినట్లు వ్రాత పూర్వకంగా తెలియచేస్తాం. రికవరీ ఏజంటు పేరు, చిరునామా, ఫోన్ నెంబరు తెలియచేస్తాం.

3. మా వసూలు సంస్థల వివరాలు మా వెబ్–సైట్‌లో ఉంచుతాము.

4. మీ అభ్యర్ధన మేరకు రికవరీ ఏజన్సీ సంస్థ / కంపెనీల వివరాలను మా బ్రాంచీల వద్ద అందుబాటులో ఉంచుతాము.

**5.** బాకీ వసూలు కొరకు హామీ స్వాధీనం చేసుకునేందుకు వచ్చిన మా సిబ్బంది లేదా మాచే అధికారమివ్వబడిన వ్యక్తి, మీరు కోరగానే మాచే ఇవ్వబడిన గుర్తింపు కార్డు చూపిస్తారు.

**6.** మీరు అనవసరంగా వేధింపుకు గురికాకుండా ఉండటానికి, బకాయి కేసులను వసూలు సంస్థలకు ఇచ్చే ముందు మేము వాటిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తాము.

**బి. హామీల స్వాధీనానికి వచ్చినప్పుడు మా సిబ్బంది / అధీకృత ప్రతినిధి అత్యంత శ్రద్ధతో దిగువ సూచించిన మార్గదర్శక సూత్రాలను పాటిస్తారు:**

**1.** మిమ్ములను సాధారణంగా, వ్యాపార / వృత్తి స్థానంలో కలుస్తారు. ఒకవేళ అక్కడ కలువలేకపోతే మీ నివాసంలో / నిర్ధిష్ట స్థానం అంటూ లేనపుడు, మీ
అధీకృత ప్రతినిధి సూచించిన స్థానంలో కలుస్తారు.

**2.** మొదటిసారి మీకు మిమ్మల్ని కలిసే అధికారి గుర్తింపును తెలియచేస్తారు.

**3.** మీ గోపనీయత, మర్యాద మన్నిస్తారు.

**4.** సభ్యతగా మీతో వ్యవహరిస్తారు.

**5.** మా ప్రతినిధులు మిమ్మల్ని ఉదయం 7 నుంచి సాయంత్రం 7లోగా కలుస్తారు. ప్రత్యేక సందర్భాలలో మీరు వ్యాపారం లేదా వృత్తి కొనసాగిస్తే, అదే వేళలో మా ప్రతినిధులు కలుస్తారు.

**6.** ప్రత్యేక సమయాల్లో లేదా ప్రత్యేక చోట్ల మిమ్మల్ని పిలవకూడదనే అభ్యర్ధనలను వీలయినంత వరకు మన్నిస్తారు.

**7.** పిలిచిన సమయము, ఎన్నిసార్లు పిలిచారు, సంభాషణ సారాంశము మొదలైనవి లిఖితపూర్వకముగా నమోదు చేయబడును.

**8.** విభేదాల, వివాదాలను బకాయిలకు సంబంధించినంత వరకు పరస్పర అంగీకారం కుదిరే విధంగా, క్రమబద్ధరీతిలో పరిష్కరించేందుకు తగిన సహాయం చేస్తారు.

**9.** బకాయి సేకరణకు మీ చోటుకు వచ్చినపుడు మర్యాద, మన్నన పాటిస్తారు. మా బ్యాంకు అధికారులు లేదా మాచేత అధికారమివ్వబడిన సిబ్బంది లేదా మా ప్రతినిధులు, మీ అంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోనరు. మీ సన్నిహితులను, స్నేహితులను లేదా మీ కుటుంబ సభ్యులను వేదింపుకు గురిచేయుట లేదా

బెదిరించుట లేదా అజ్ఞాతముగా వ్యవహరించుట లేదా అవాస్తవమైన తప్పుద్రోవ పట్టించు ప్రతిపాదనలు చేయరు మరియు ఏ వ్యక్తి పైనా భౌతిక లేదా మౌఖిక లేదా మానసిక హింసకు, వేధింపులకు పాల్పడరు.

అయినప్పటికి, మీరు మీ ప్రస్తుత సంప్రదింపుల టెలిఫోన్ నెంబరు మరియు చిరునామా మాకు తెలియచేయుట మీ బాధ్యతగా ఉండును. మీ టెలిఫోన్ నెంబరు మరియు చిరునామాల ద్వారా మీరు నిరంతరము లభ్యముగా లేని కారణమున సంప్రదించుట సాధ్యము కానపుడు, మీ యొక్క వివరముల కొరకు బ్యాంకు మీ సన్నిహితుల, స్నేహితుల ద్వార లభ్యమగు ఆధారముల ద్వార లేదా మీకు తెలిసిన ఇతర వ్యక్తుల ద్వార లభ్యమగు ఆధారముల ద్వార మిమ్మల్ని సంప్రదించుటకు ప్రయత్నం చేస్తుంది.

**10.** కుటుంబంలో సంతాప సంఘటనలన లేదా విషాదకర సందర్భాల్లో అసముచితంగా ఉంటుందని భావించి బకాయుల వసూలుకు కలవడానికి ప్రయత్నించం.

## పదకోశము

### నిర్దేశిత పిటీలేఖనము (Avalisation)

బ్యాంకు, మారకము బిల్లు లేదా డ్రాఫ్ట్ చెల్లింపును, నిర్ధిశిత పిటీలేఖనము (ఎండార్స్‌మెంట్) ద్వారా నిశ్చయపరుచును. బిల్లు పరిణితి పొందినపుడు వాని చెల్లింపు స్వీకర్తకు తప్పనిసరిగా ఉండును.

### బ్యాంకు గ్యారంటీ

ఖాతాదారుడు చేసుకొనిన ఒడంబడిక నందు తప్పక నిర్వర్తించవలసిన వాటియందు వైఫల్యము చెందినపుడు, ఒడంబడిక నందు చెల్లింపు చేయుటకు అంగీకరించిన సొమ్మును ఖాతాదారుని పక్షమున లేదా తరపున ఇతరులకు ( థర్డ్ పార్టీకి) చెల్లించుటకు బ్యాంకు అంగీకరిస్తూ చేసిన హామీ.

### బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్

బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ అనునది , కొన్ని బ్యాంకింగ్ సేవలనందు ఉత్పన్నమగు ఖాతాదారుల ఫిర్యాదులను పరిష్కరించుటకు, భారతీయ రిజర్వ్ బ్యాంకు నియమించిన స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన అధికారిక విభాగము.

### బిల్స్

బిల్స్ ఆఫ్ ఎక్స్‌చేంజి లేదా ప్రామిసరీ నోట్ వంటి ఆర్థిక నెగోషియబుల్ పత్రాలనే బిల్లులు అంటారు. సప్లయి చేసిన సరుకులను చెల్లింపు చేయమని కొనుగోలుదారునికి అమ్మకందారు ఇచ్చిన దానినే బిల్స్ ఆఫ్ ఎక్స్‌చేంజి అంటారు.

### బిల్ కొనుగోలు / డిస్‌కౌంటింగ్

సరుకుల అమ్మకందారు రైజ్ చేసిన డిమాండ్ / ఉంచిన బిల్స్ ఎక్స్ఛేంజిని బిల్స్‌ని కొనడం / డిస్కౌంటింగ్ ద్వారా అమ్మకందారనకు ఋణపరపతి ఇస్తారు. డిమాండ్ బిల్స్ కొనుగోలు యూసెన్స్ బిల్స్‌ని డిస్కౌంటింగ్ చేస్తారు.

### క్యాష్ క్రెడిట్ / ఓవర్ డ్రాఫ్ట్

ముందు నిర్ణయించుకున్న పరిమితులకు లోబడి ఋణగ్రహీత తనకు కావలిసిన సొమ్మును ఋణంగా తీసుకోవడాన్ని క్యాష్‌క్రెడిట్ / ఓవర్ డ్రాఫ్ట్ అంటారు. ఖాతాకు సొమ్ము వస్తూ ఉంటే మంజూరు అయిన పరిమితికి లోబడి మరల క్రొత్తగా సొమ్ముని ఋణంగా పొందవచ్చును. లిమిట్ రివాల్వింగ్ లైన్ ఆఫ్ క్రెడిట్‌గా ఉంటుంది. బాకీ సొమ్ముపైన బ్యాంక్ చార్జీలను విధిస్తుంది.

**నష్ట పరిహార విధానము**

బ్యాంకు చర్యలు తీసుకోవడం, తీసుకోకపోవడం వలన ఖాతాదార్లకు కలిగిన నష్టానికి నష్టపూర్తి చేయడంపై బ్యాంకులు పాటించే విధానం.

**క్రెడిట్ సౌకర్యాలు / బ్యాంకు ఋణం**

టర్మ్‌లోన్‌గా, ఓవర్ డ్రాఫ్ట్‌గా, క్యాష్ క్రెడిట్‌గా ఋణ సౌకర్యాలను తన ఖాతాదారులకు ఒక నిర్దిష్ట గడువుకి ఇస్తుంది, చెల్లించాల్సిన సొమ్ముపైన వడ్డీని వసూలు చేస్తుంది.

**క్రెడిట్ ఇన్‌ఫర్మేషన్ కంపెనీలు (సి ఐ సి లు)**

క్రెడిట్ ఇన్‌ఫర్మేషన్ కంపెనీలు (సి ఐ సి లు), కంపెనీ చట్టము. 1956 క్రింద నమోదు చేయబడి, భారతీయ రిజర్వ్ బ్యాంకు నుండి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందినవి. క్రెడిట్ సంస్థల నుండి ఈ కంపెనీలు క్రెడిట్‌పై పొందిన డేటాని విశ్లేషించి దాని సభ్యులకు, నిర్దిష్ట వాడకందార్లకు ఇస్తాయి.

**ఫ్యా క్టరింగ్ (కారక సేవలు)**

ఫ్యాక్టరింగ్ (కారక సేవలు) అంటే క్రెడిట్ అమ్మకాలను డబ్బుగా మార్చుకనేందుకు రిసీవబుల్స్ మేనేజ్‌మెంట్‌లో ఉన్న ఆర్థిక ఐచ్ఛికత

**స్థిరవడ్డీ రేటు**

ఋణము పైన స్థిరవడ్డీ రేటు అనగా, ఋణము యొక్క పూర్తికాలమునకు స్థిరపరుచబడిన వడ్డీరేటు లేదా ఋణ ఒప్పందములో నియమ నిబంధనలలో పేర్కొన్న విధంగా నిర్ణీత వ్యవధుల్లో వడ్డీరేటు పునర్నిర్ధారణ జరుగును.

**అస్థిర వడ్డీరేటు**

ఋణము పైన అస్థిర వడ్డీరేటు అనగా, స్థిరమైన వడ్డీరేటు కాదు మరియు ఇది నిర్దేశించబడిన రేటుకు అనుసంధానము చేయబడి తదుపరి సంభవించు మార్పులకు లోనగును.

**గ్యారంటీ**

ఒక వ్యక్తి చేత ఇవ్వబడు వాగ్దానము.

**లెటర్ ఆఫ్ క్రెడిట్**

లెటర్ ఆఫ్ క్రెడిట్ అంటే బ్యాంకులు జారీచేసే డాక్యుమెంట్. డాక్యుమెంట్‌ను దాఖలు చేస్తే లబ్ధిదారునికి చెల్లింపులు చేయడానికి ఉపసంహరణకు వీలులేని అండర్‌టేకింగ్ ఉంటుంది.

**సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమలు**

మైక్రో స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ ఉత్పత్తి లేక సేవలు ఇచ్చే సంస్థ.

మైక్రో ఎంటర్ ప్రైజెస్ అంటే ఏ పరిశ్రమకైనా సంబంధించిన సరుకుల ఉత్పత్తి చేసే సంస్థ, యంత్ర సామాగ్రి రూ. 25 లక్షలు మించకుండా మదుపు చేసే సంస్థ లేక సేవలు చేసే సంస్థ, ఎక్విప్‌మెంట్‌పై రూ. 10 లక్షలకి మించని మదుపు ఉండాలి.

చిన్న పరిశ్రమ (స్మాల్ ఎంటర్‌ప్రైజెస్) అంటే పరిశ్రమలకి చెందిన సరుకులను తయారు చేసే సంస్థ. దాని యంత్ర సామాగ్రి ఖర్చు రూ. 25 లక్షలపైన, రూ. 5 కోట్లలోపు ఉండాలి లేక సేవలు చేసే సంస్థ అయితే పరికరముల పెట్టుబడి రూ. 10 లక్షలకు మించి రూ. 2 కోట్ల లోపు ఉండాలి.

**నికర విలువ లేదా నెట్ వర్త్**

నికర విలువ లేదా నెట్ వర్త్ అనగా క్యాపిటల్ మరియు స్వతంత్ర నిధుల నుండి పేరుకున్న నష్టాలను, అదృశ్య ఆస్తులను తీసివేయగా మిగిలిన సొమ్ము.

**నిధులతో సంబంధించని (నాన్ ఫండ్ బేస్డ్) సౌకర్యాలు**

ఖాతాదార్లు ఈ సౌకర్యం వాడినప్పుడు బ్యాంక్ నుండి ఫండ్స్ వెంటనే వెళ్లవు. అయితే ఖాతాదారుడు తన బాధ్యతల్ని పాటించనిచో అప్పుడు ఆర్థిక బాధ్యత ఏర్పడును. బ్యాంక్ గ్యారంటీలు, అంగీకారము (బిల్స్ మొదలగునవి) లెటర్ ఆఫ్ క్రెడిట్ రూపంలో ఈ సౌకర్యాలు ఉంటాయి.

**నిరర్థక ఆస్తులు**

1. టర్మ్‌లోన్ పై 90 రోజులకు పైగా అసలుపైన వాయిదా సొమ్ము మరియు వడ్డీ చెల్లింపు జరగకపోవడం.
2. ఓవర్ డ్రాఫ్ట్ / క్యాష క్రెడిట్‌కు (ఓడి / సి సి) ఖాతాలు హద్దుల్లో లేకపోవుట
3. కొనుగోలు లేదా డిస్కౌంట్ బిల్లులు 90 రోజులుగా చెల్లింపులు జరగకపోతే వాటిని నిరర్థక ఆస్తులు అంటారు.

**అవుట్ ఆఫ్ ఆర్డర్ స్టాటస్**

మంజూరు పరిమితి / డ్రాయింగ్ పవర్ కన్నా అవుట్ స్టాండింగ్ బ్యాలన్స్ నిరంతరం ఎక్కువగా ఉంటే, మంజూరు పరిమితి / డ్రాయింగ్ పవర్ కన్నా అవుట్ స్టాండింగ్ తక్కువ ఉన్నా ఆస్తి అప్పుల పట్టీ తేదీకి 90 రోజులుగా అకౌంట్‌లో క్రెడిట్స్ లేనిచో లేక ఆ గడువుకి డెబిట్ చేసిన వడ్డీ సొమ్ముకి కూడా క్రెడిట్స్ చాలనిచో ఆ అకౌంట్‌ని అవుట్ ఆఫ్ ఆర్డర్ అకౌంట్ అంటారు.

**ఓవర్ డ్యూస్**

బ్యాంకు విధించిన గడువు తేదీకి క్రెడిట్ సౌకర్యం క్రింద బ్యాంకుకి ఇవ్వవలసిన సొమ్మును చెల్లించనిచో దానిని ఓవర్ డ్యూస్ అంటారు.

**పేమెంట్స్ సెటిల్‌మెంట్ సిస్టం**

ఫండ్స్ వాడే వారు సప్లయిర్ సొమ్ము బదిలీకై సాధారణంగా ఆర్థిక సంస్థల మధ్య డెబిట్ మరియు క్రెడిట్ ఎక్చేంజ్‌గా ఉంటుంది. దీనిని పేమెంట్స్ సెటిల్‌మెంట్ విధానము అంటారు.

**పిన్**

నగదు తీసుకొనటకు లేదా వస్తువుల కొనుగోలుకు మరియు సేవలు పొందుటకు, బ్యాంకు కార్డు ద్వారా వినియోగ సౌకర్యము ఇవ్వబడిన ఖాతాదారులకు ఇవ్వబడిన గుప్తమైన సంఖ్య

**సమంజసత**

సహేతుకమైన కారణములకు అనుగుణముగా ఉండునది. ఆరోగ్యకరమైన ఆలోచన, సాధారణ బుద్ధి, హద్దుల మధ్యన వ్యవహరించుట, అతిగా లేక తీవ్రముగా ఉండనిది

**నిర్దేశిత రేటు**

బ్యాంకు ఋణములను అస్థిర వడ్డీరేటు ప్రాతిపదికన మంజూరు చేసినపుడు, బ్యాంకు నిర్దేశించి విధించిన వడ్డీరేటు. ఇట్టి వడ్డీ రేటు, బ్యాంకులు వాటి వాటి విధానములను బట్టి నిర్ణయము చేయబడుట లేదా సవరింపు చేయుట జరుగును.

## పునః స్వాధీనత ( రిపొసెషన్)

పునః స్వాధీనత అనగా ఋణ ఒప్పందం ప్రకారము బాకీదారు చెల్లింపులు చేయనిచో, సెక్యూరిటీని, ఇల్లు, సరుకులు (కారు మొదలగునవి) క్రెడిటార్ పునఃస్వాధీనం తీసుకోవడం రిపొసెషన్ అంటారు.

## పునరావాస పథకం (రీహేబిలిటేషన్ ప్యాకేజి)

పునరావాస పథకం (రీహేబిలిటేషన్ ప్యాకేజి) ఖాయిలా పడిన యూనిట్లను బాగుపరచడానికి తయారు చేసిన ప్యాకేజి, ఇది భారతీయ రిజర్వ్ బ్యాంకు షరతుల ప్రకారము ఉండును.

1. క్రమబద్ధీకరణ మార్గదర్శకాలను అనుసరించి, వడ్డీరేటులో తగ్గింపుతో కూడిన వర్కింగ్ క్యాపిటల్
2. టర్మ్‌లోన్ పై ఫండెడ్ వడ్డీ
3. వర్కింగ్ క్యాపిటల్
4. టర్మ్‌లోన్
5. కంటిజెన్సీ లోన్ సహాయము

## సెక్యూరిటీ

ఋణం ఇతర బాధ్యతలకి ఆధారంగా ఉంచబడే ఆస్తి. ఋణగ్రహీత ఋణాన్ని చెల్లించక బకాయి పడితే ఆ బాకీ నిమిత్తంగా ఇట్టి ఆస్తిని బ్యాంకు క్లెయిమ్ చేయవచ్చును. ఋణగ్రహీత తనకు ఇవ్వబడిన పరపతి సౌకర్యంతో పొందిన ప్రాజెక్టు వ్యాపారానికి సంబంధించినదానిని ప్రాథమిక హామీ అంటారు. ఈ ఋణమునకు అదనముగా ఇచ్చిన సెక్యూరిటీని అనుబంధ హామీ (కొలెట్రల్) అంటారు. ఉదా. నగలు తాకట్టు, ఇల్లు తనఖా.

## సేవలు

1. సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమలకు, వృత్తులవారికి, స్వయం – ఉపాధి వారికి మరియు అన్ని ఇతర సేవల ఎంటర్‌ప్రైజెస్ వారికి

2. సేవలు అంటే, బ్యాంకులు ఇచ్చు అన్ని సేవలు, డిడిలు, ఎంటీలు, టిటిల జారీ, నోట్‌ల మార్పు, నగదు చెల్లింపు, విదేశీమారక ద్రవ్యం మొదలగునవి.

## ఖాయిలా పడిన యూనిట్

ఖాయిలా పడిన యూనిట్ అంటే కనీసము అకౌంట్ 3 నెలల వరకు ఎన్.పి.ఏగా ఉంటూ లేదా దాని నికర విలువలో ( నెట్ వర్త్) 50% వరకు క్రిత అకౌంటింగ్ సంవత్సరములో నగదు నష్టాలు (క్యాష్ లాస్) ఉండటం.

## చార్జీల పట్టిక (టారిఫ్ షెడ్యూల్)

చార్జీల పట్టిక (టారిఫ్ షెడ్యూల్) తన కస్టమర్లకు బ్యాంకులు ఇచ్చే ప్రాడక్ట్స్, సేవలపై విధించే చార్జీల షెడ్యూల్.

ఈ నియమావళి, బ్యాంకింగ్ నియమావళి మరియు ప్రమాణాల భారతీయ మండలి వారిచేత భారతీయ రిజర్వ్ బ్యాంకు, ఇండియన్ బ్యాంకుల సంఘము మరియు సభ్య బ్యాంకుల సంప్రదింపులతో క్రమాభివృద్ధి చేయబడినది. సరళమైన మరియు ఉత్తమ బ్యాంకింగ్ విధానాలను ఉన్నతపరచడం, కనీస ప్రమాణాలను రూపొందించడం, పారదర్శకతను పెంచడం, ఉన్నత నిర్వహణా ప్రామాణికతను సాధించడం మరియు వీటన్నిటితో పాటు, ఖాతాదారులకు మరియు బ్యాంకుకు మధ్య సౌహార్థ సంబంధాలను ఉన్నతపరచడం తద్వార సామాన్య మానవుని విశ్వాసాన్ని బ్యాంకు వ్యవస్థ పట్ల పెంపుచేయడం ఈ నియమావళి కీలక ఉద్దేశము. బ్యాంకులు వాస్తవమైన స్ఫూర్తితో వారి ఉత్పత్తులను మరియు సేవలను ఒసంగు సంధర్భములో ఉత్తమ నియమావళిని మరియు ప్రమాణాల అవలంబనను నిశ్చయపరుచుటకు, బ్యాంకింగ్ నియమావళులు మరియు ప్రమాణాల భారతీయ మండలి ( బి సి యస్ బి ఐ ) స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థగా, ఫిబ్రవరి, 2006 నందు అవతరించినది. నియమావళులు మరియు ప్రమాణాల భారతీయ మండలి (బి సి యస్ బి ఐ) రెండు రకములైన నియమావళులు కలిగి ఉన్నది. – ఖాతాదారుల పట్ల బ్యాంకు నిబద్ధ నియమావళి – సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమల పట్ల బ్యాంకు నిబద్ధ నియమావళి. ఈ రెండు నియమావళులు, షెడ్యూల్ వాణిజ్య బ్యాంకులను, గ్రామీణ బ్యాంకులను, సహకార బ్యాంకులను కలుపుకొని ఉన్న బి సి యస్ బి ఐ యొక్క సభ్య బ్యాంకులచేత అవలంబించబడుచున్నది. బ్యాంకింగ్ నియమావళులు మరియు ప్రమాణాల భారతీయ మండలి (బి సి యస్ బి ఐ) ఫిర్యాదుల పరిష్కారమునకు వేదికగా రూపకల్పన చేయబడలేదు. అయినప్పటికి, బ్యాంకింగ్ నియమావళులు మరియు ప్రమాణాల భారతీయ మండలి ( బి సి యస్ బి ఐ ) ఫిర్యాదులను బ్యాంకుల లోపభూయిష్టతను గుర్తించి సక్రమము చేయు దృష్టితో వీక్షించును. ఒకవేళ, నియమావళి నందు గల విధాన పరమయిన నిర్ణయాత్మకములందు, సాధనలందు ఏవేని పూరింపవలసినవి, బ్యాంకునందు ఆరంభించవలసినవి గుర్తింపబడినయెడల వాటిని అదనముగా ఆవిష్కరించుటకు చర్యలు గైకొనును.

బ్యాంకింగ్ నియమావళులు మరియు ప్రమాణాల భారతీయ మండలి (బి సి యస్ బి ఐ) గురించి తదుపరి వివరములు మరియు సమాచారము కొరకు వెబ్–సైట్ నందు చూడగలరు.